శాసనసభ
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 180 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | గురువారం 05 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-



# 'తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమే

## అందుకే అక్కడ మొదట

# ఉద్యమం మొదలైంది'

- ఉద్యోగాల కల్పనపై ప్రధాని మోదీ మాట్లాడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్
- ప్రజల ఆశీస్సులతోనే సామాన్యుడినైన తాను సీఎం అయ్యానని వ్యాఖ్య

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ ఇస్తామని సోనియా మొదట ఈ గడ్డ పైనుంచే చెప్పారని, ఎన్ని అవాంతరాలు వచ్చినా ఆమె ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల ఆశీస్సులతోనే సామాన్యుడినైన తాను సీఎం అయ్యారని తెలిపారు. తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమేనని, దాని కోసమే ఖమ్మం జిల్లా పాల్వంచలో మొదట ఉద్యమం మొదలైందని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా రాజ్యం.. రాష్ట్రంగా మారిందని వ్యాఖ్యానించారు. ఇవాళ పెద్దపల్లిలో జరిగిన యువవికాసం సభలో ఆయన పాల్గొని గ్రూప్-4, సింగరేణి ఉద్యోగాలకు ఎంపికైనవారికి నియామక పత్రాలను అందజేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాలను, సీఎం కప్ ట్రోఫీని ఆవిష్కరించారు.పెద్దపల్లి జిల్లాలో రూ.వందల కోట్ల పనులు పూర్తి చేసుకున్నామని సీఎం రేవంత్ తెలిపారు.మంత్రి శ్రీధర్‌బాబు తమను బెదిరించి పనులు చేయించుకున్నారని సరదాగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని కోరారు.రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు.

## కేసీఆర్ మీద కోపంతో

# తెలంగాణ తల్లి రూపం మార్చొద్దు



- రాజీవ్ విగ్రహం పెట్టిన చోటే తెలంగాణ తల్లి నిటారుగా నిలబడుతుందని వ్యాఖ్య
- కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి రూపాన్ని మారిస్తే చరిత్ర క్షమించదన్న కేటీఆర్
- ఇందిరాగాంధీ ప్రతిష్ఠించిన భారతమాత రూపాన్ని వాజ్ పేయి మార్చలేదన్న కేటీఆర్

## మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు నెలకు

# రూ. 2500 ఇవ్వాల్సిందే..

## ఎమ్మెల్సీ కవిత డిమాండ్



**శాసనసభ / హైదరాబాద్ :** అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంటపడుతూనే ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు.ప్రభుత్వంలో జరిగే తప్పులను తెలంగాణ జాగృతి సంస్థ ఎప్పటికప్పుడు ఎత్తిచూపిస్తుందన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

# కీలక ప్రకటన చేశారు.



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణలో నిరుపేదలు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న సొంతింటి కల సాకారం కానుంది. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని అన్నారు.

మిగతా »»4లో

# భూకంపంతో కదిలిన సమ్మక్క గద్దెలు..

- ములుగు కేంద్రంగా ఈ ఉదయం భూకంపం
- తెలంగాణని పలు జిల్లాలతోపాటు ఏపీలోనూ ప్రకంపనలు
- మేడారం గద్దెల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో ప్రకంపనల రికార్డు



**శాసనసభ / హైదరాబాద్ :** ఈ ఉదయం ములుగు కేంద్రంగా సంభవించిన భూకంపం తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఉదయం 7.27 గంటలకు కొన్ని సెకన్లపాటు కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైంది.

మిగతా »»4లో

## అధికారంలోకి వచ్చిన

# 10 నెలల్లోనే 55 వేల

## ఉద్యోగాలు ఇచ్చాం

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం రికార్డ్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ రోజు పెద్ద పల్లిలో ఏర్పాటు చేసిన యువ వికాసం సభలో ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క టీచర్ రిక్రూట్ మెంట్ అయినా జరిగిందా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. తెలంగాణకి రూ.10 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని..తద్వారా వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.



మిగతా »»4లో

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ వాలంటీర్లుగా

# ట్రాన్స్‌జెండర్లు..

## చర్యలు చేపట్టిన అధికారులు



**శాసనసభ / హైదరాబాద్ :** ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లను నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో వీరికి ఈవెంట్లను నిర్వహించారు.రన్నింగ్, జంపింగ్ ఇతర పరీక్షలు నిర్వహించారు.

# సంభాల్ పర్యటనను అడ్డుకోవడం

# రాజ్యాంగ హక్కుల

# ఉల్లంఘనే





# డిప్యూటీకి

# 'ఓకే' చెప్పిన శిందే..!

# సభా సమరం..9 నుంచి

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

గురువారం 05 డిసెంబర్ - 2024

## కానిస్టేబుల్ నాగమణి హత్య తీవ్రంగా ఖండిస్తున్నాం

## నిందితుని కఠినంగా శిక్షించాలి

**తోడబుట్టినోడే హత్య చేయడం దురదృష్టకరం**
**కులాంతర వివాహాలు చేసుకోవడం తప్పా**
**పెరుమండ్ల అంజయ్య ఆరోపణ**



**యాచారం శాసనసభ న్యూస్ (డిసెంబర్ 04):** సమాజంలో కులాంతర వివాహాలను చేసుకున్న వారికి ప్రభుత్వం, చట్టాలు వారికి రక్షణ కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల అంజయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం మండలంలో రాయపోలు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నాగమణి, అదే గ్రామానికి చెందిన దళితుడు సుమారు 15 రోజుల క్రితం పెళ్లి చేసుకున్నారు. కానీ సొంతం రక్తం పంచుకు పుట్టిన తమ్ముడు పరమేష్, అక్క నాగమణిని కులాంతర వివాహం చేసుకున్నందుకు హయత్ నగర్ విధులు నిర్వహించడానికి స్కూటీ మీదవెళ్తున్న నాగమణినీ మార్గమధ్యంలో దారి కాసి కార్ తో ఢీ కొట్టి, అతి దారుణంగా కొడవలితో నరికి చంపటం ఆయన తీవ్రంగా ఖండించారు. భారతదేశంలో ఆడపిల్లలు తనకిష్టమైన వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకోవడం నేరమా అని ఆయన ప్రశ్నించారు. అగ్రకులాలు అమ్మాయిలను పరువు అత్యలు చేయడం ప్రభుత్వం చట్టాలు నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు జరగకుండా నిందితున్ని కఠినమైన చర్య లు తీసుకో వాలని, జీవిత ఖైదు శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

## నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం

## ఎమ్మెల్యే రంగారెడ్డి, లబ్ధిదారులకు చెక్కులు అందజేత



లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



లబ్ధిదారులకు చెక్కుల అందజేసిన చింతపట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 04) :** నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం ప్రగతి భవన్ కార్యాలయంలో మాల్ గ్రామానికి చెందిన బాదం వరమ్మ 28 వేలు,పి యాదమ్మ 60 వేలు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి మరువలేనిది. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవా లని కోరారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథ కాల విషయంలో రాజకీయాలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియ ం చేసుకోవాలని కోరారు. లబ్ధిదారుల చెక్కులు ఇప్పించడంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి మురళి కృషి చాలా అమోఘమైంద న్నారు. లిచింతపట్ల గ్రామానికి చెందిన కరికే శైలజ 60 వేలు, కర్కే యాదయ్యకు 22 వేలు, బి శంకర్ కు 21 వేలు, కే అందాలు 12.500 వేలు, ఆర్ పార్వతమ్మకు 42 వేలు, ఎస్.కె ఇబ్రహీం కు 19.500 వేలు, వెంకటమ్మకు 9 వేలు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటికాల లక్ష్మారెడ్డి, లిక్కి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పెండ్యాల యాదగిరి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## చింతపట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

## ఎమ్మెల్యేని కోరిన లిక్కి సుధాకర్ రెడ్డి

### డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజేష్ కు వినతి పత్రం అందజేత





**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్04):** మండల పరిధిలో చింతపట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఇబ్రహీంపట్నం ప్రగతి భవన్ లో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటికాల లక్ష్మారెడ్డి, లిక్కి సుధాకర్ రెడ్డి కలిసి మాట్లాడారు. అనంతరం ఇబ్రహీం పట్నం డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చింతపట్ల గ్రామంలో ఉదయం 5:30కు మేస్త్రీలు, కూరగాయల మార్కెట్ కు, విద్యార్థులు వ్యాపారస్తులు హైదరాబాదుకు వెళుతున్నారు. రాత్రి 8 గంటలకు రాత్రి సమయంలో కూలీలు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు బస్సులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి డిపో అసిస్టెంట్ మేనేజర్ కి ఫోన్ చేసి మాట్లాడారు. బస్సు సౌకర్యం తప్పకుండా కల్పిస్తానని ఎమ్మెల్యేకు డిపో మేనేజర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులను అవగాహనపరిచే

## గోడ పోస్టర్ విడుదల



**చండూర్ డిసెంబర్ 4 (శాసనసభ న్యూస్) :** మానవుడు తయారు చేసిన మందును తాగి భగవంతుడిచ్చిన బతుకును బలిపెట్ట వద్దంటూ వాహనదారులను అవగాహన పరిచే పలు ప్రమాద చిత్రాలతో ముద్రించిన గోడ పోస్టర్లను సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేయగా బుధవారం నల్గొండ డి.ఎస్.పి కార్యాలయంలో వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సిఐ డానియల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకుడు జర్నలిస్టు మహేష్ గాడ్సే, స.హా. చైతన్య వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షులు కర్నాటి శ్రీహరి, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ ర్యాలిని ప్రారంభించిన బిజెపి

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 4 :** చింతపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ బైక్ ర్యాలీ నియోజకవర్గ ఇన్చార్జ్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన బైక్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు, అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి కృష్ణ,అంకూరి నరసింహ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారంటీల గారడి ఆరు అబద్ధాలు 66 మోసాలు 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన 100 రోజులలో ఆరు గ్యారెంటీలు ఏడాదిలో 66 వాగ్దానాలు ఐదు సంవత్సరాలలో మ్యానిఫెస్టో లో పొందుపరిచిన హామీలను నెరవేరుస్థానాన్ని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది కాలంలో పూర్తిస్థాయిలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను వచించింది. నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి ప్రజాస్వామిక పాలన అందిస్తామన్న రేవంత్ రెడ్డి లగచర్లలో భూసేకరణ పేరిట రైతులపై అక్రమ కేసులు పెట్టి పోలీసులచే దాడులు చేయించడం కాంగ్రెస్ మార్క్ ప్రజాస్వామ్య పాలన నియామక పరీక్షలపై ఆందోళన వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు గ్రూప్ అభ్యర్థులపై దాడులు, అశోక్ నగర్ దిగ్బంగం, రేవంత్ సర్కారు చేస్తున్న ప్రజల ఆంక్షల ఆందోళనలు అడ్డుకునే పోలీసులే ఆందోళనకు దిగారంటే రేవంత్ రెడ్డి పాలన ఎంతటి నిరంకుశ తత్వంగా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. దీనికి తోడు హైడ్రా మూసి ప్రక్షాళన భూసేకరణ పేరిట పేదల ఇండ్లు కూల గొడుతున్నారు. తెలంగాణ ప్రజలు 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో అనుభవించిన కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలోనే అనుభవించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోనీ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుండాల అంజయ్య ,ఆంజీ నాయక్, వెన్నం శేఖర్ చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శులు, కట్ట సైదులు, బొడ్డు మహేష్, యువ మోర్చా నాయకులు కుందేళ్ల శ్రీశైలం, గజ్జ అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎంపిక

## డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్





**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 04) :** ఇబ్రహీంపట్నం మార్కెట్ పాలకవర్గం 14 మందితో ఎన్నుకున్నారు. బుధవారం అధికారికంగా ప్రకటించారు. యాచారం మండలానికి డైరెక్టర్లు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ ఎంపిక. మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన గులాం అక్బర్ ఎంపిక అధికారికంగా ప్రకటించారు. ఎమ్మెల్యే రంగారెడ్డికి అత్యంత సన్నిహితులు వెన్నంటే ఉండి సేవలందించారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు డైరెక్టర్లు తెలిపారు.

## అంగన్వాడి సొంతం భవనం కోసం ఎమ్మెల్యే కి

## వినతి పత్రం ఇచ్చిన - కొమ్ము గణేష్





**చండూర్ డిసెంబర్ 4 (శాసనసభ న్యూస్) :** బుధవారం రోజు మునుగోడు మండల కేంద్రంకు వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కొండాపురం గ్రామంలో 2006 నుండి ఉన్న అంగన్వాడి కి సొంత భవనం లేక 18 సంవత్సరాల నుండి అనేక కిరాయి రూములలో తిరిగి అనేక ఇబ్బందులు చిన్నపిల్ల వాళ్ల, తల్లిదండ్రులు, మరియు అంగన్వాడీ సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారు అని గమనించి సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇచ్చి వారి సమస్యలను తెలియజేయడం జరిగింది. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా హామీ ఇవ్వడం జరిగింది.

## డ్వాక్రా గ్రూపులలోని ప్రతీ ఒక్క

## మహిళ లక్షాధికారులవ్వాలి

### - ప్రజాపాలన విజయోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 4 :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు) లో బుధవారం నాడు ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మెప్మా ఎస్ హెచ్ బి డ్వాక్రా గ్రూపులకు 1కిటి రూపాయల రుణాల చెక్కులను అందజేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన ఈ సంవత్సర కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి జరిగిందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ప్రతీ డ్వాక్రా మహిళ లక్షాధి కారులవ్వాలని అందుకు పూర్తిగా సహకరిస్తానని, నియోజకవర్గంలో కల్యాణ లక్ష్మీ క్రింద 977 మంది లబ్ధిదారులకు 9కోట్ల 77 లక్షల 80వేల 460రూపాయలను అందజేశామని,



ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా పేద వాడి వైద్య ఖర్చుల నిమిత్తం 892 మందికి 6కోట్ల 78 వేల 500 రూపాయలను అందజేశామని అన్నారు . రాబోయే కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణా రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు

## గోరిగే హరికిషన్ ఎంపిక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

### కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై కృషి
### స్థానిక ఎన్నికల్లో మెజార్టీ సీట్లు కైవసం



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 04) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా గొరిగె హరికిషన్ ఎంపికయ్యారు. బుధవారం ఎమ్మెల్యే రంగారెడ్డి ప్రకటించారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల పరిధిలో నల్లవెల్లి గ్రామానికి చెందిన హరికిషన్ సామాన్య కార్యకర్తగా, ఆ గ్రామ పార్టీ, అధ్యక్షుడు కానమోని జంగయ్య, ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్ సహకారంతో ఎదిగారు. నిత్యం ప్రజల కోసం పనిచేసే యువకుడు, పార్టీ కార్యకర్తలకు, యూత్ సభ్యులకు, నాయకులకు క్రమశిక్షణతో మెలిగారు. నియోజకవర్గ హరికిషన్ కు పదవి బాధ్యతలు స్వీకరించడం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందించారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు గెలుచుకోవాలని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ బలోపితంపై కృషి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## చింతపల్లి యువజన కాంగ్రెస్

## ఉపాధ్యక్షుడిగా అజ్గర్ నియామకం



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 4 :** చింతపల్లి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఎం.డి . అ్గర్ ఎన్నికయ్యారు. నియోజవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారంతో ఈ బాధ్యత నాకు అప్పగించినందుకు పార్టీ పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మద్దతు తెలిపిన పెద్దలకు,సహచర మిత్రులకు, శ్రేయోభిలాషులకు కుటుంబ సభ్యులకు నాతో ఉండి నాకు సహాయంగా నిలిచిన ప్రతి ఒక్కరికి నాహృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు న్నానని చింతపల్లి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అజ్గర్ తెలిపారు.

## దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్

## ఉప అధ్యక్షుడిగా చింతకుంట్ల రాకేష్ ఎన్నిక



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 4 :** చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన చింతకుంట్ల రాకేష్ దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉప అధ్యక్షునిగా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ యూత్ సమస్యల పరిష్కారానికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# చండూర్ మండలం ఎస్సీ డిపార్ట్మెంట్

## అధ్యక్షుడిగా కురుపాటి శేఖర్



**చండూర్ డిసెంబర్ 4 (శాసనసభ న్యూస్) :** బుధవారం రోజున నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కార్యాలయంలో చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన కురుపాటి శేఖర్ కి చండూరు మండల ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షునిగా నియామక పత్రం అందజేసిన నలగొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ స్వామి, నా నియామక పత్రానికి సహకరించిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అలాగే ఎస్సీ డిపార్ట్మెంట్ అండ్ కార్పొరేషన్ చైర్మన్ నగరిగరి ప్రియతమ్ కి, చండూరు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై నమ్మకంతో బాధ్యత అప్ప చెప్పినందుకు బాధ్యత ప్రకారం కాంగ్రెస్ పార్టీకి కృషి చేస్తానని అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ స్కీం లన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజలకు అందేలాగా చూసుకుంటానని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో చండూరు మండల అధ్యక్షులు కొరిమి ఓంకారు,జిల్లా యస్సి సెల్ వైస్ చైర్మన్ కురుపాటి గణేష్, అధికార ప్రతినిధి పెరికే ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు పెరిక హరిప్రసాద్, జిల్లా నాయకులు కుడుతల నాగరాజు, మండల నాయకులు పెరమాండ్ల నరేష్ , తుమ్మలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు గజ్జెల శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొనడం జరిగింది.

# కవ్వంపల్లి ప్రకాష్ - ప్రసన్నల

## వివాహ వార్షికోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం,శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 4 :** ఇబ్రహీంపట్నం అంకిత్ హాస్పిటల్ అడ్మినిస్టరేటర్ కవ్వంపల్లి ప్రకాష్- ప్రసన్న ల 25వ వివాహ మహోత్సవం స్థానిక కొత్త కాపు యాదవ రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమానికి హాజరయి వారికి అభినందనలు తెలిపి, గజ మాలతో సన్మానం చేసిన లయన్ కె.వి.రమేష్ రాజు (మాజీ జైలు అడ్వైసరీ మెంబెర్ ), లయన్ తాళ్ల మహేష్ గౌడ్ (కాంగ్రెస్ సీనియర్ నాయకులు ). ఈ కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వారి సతీమణి డాక్టర్ అనురాధ, నల్గొండ గద్దర్ తదితరులు హాజరయ్యారు.

# నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు పిటిషన్‌లో పేర్కొన్నారు.పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హరీశ్‌రావుపై కేసు నమోదైన సంగతి తెలిసిందే.

# ఈనెల 8న జరిగే 18వ అయ్యప్ప మహా పడిపూజకు

## భక్తులందరికీ ఆహ్వానం

- 108 కలశములతో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ.
- సత్యనారాయణ స్వామి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ నిర్వహణ.
- పడిపూజకు స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరు
- 18 వ పాదం భజన గురుస్వామి గోవిందు యాదగిరి









**చింతపల్లి, శాసనసభ న్యూస్. నెట్వర్క్ ఇన్చార్జ్ వెంకటేష్ డిసెంబర్ 4 :** నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోని చింతపల్లి మండల కేంద్రంలో గల సాయి సుమంగళి గార్డెన్స్ లో ఈనెల 8 వ తేదీన అయ్యప్ప స్వామి 18 వ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని 18వ పాదం భజన గురు స్వామి గోవిందు యాదగిరి బుధవారం నాడు తెలిపారు. సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో గోవిందు భారతమ్మ- నారయ్య దంపతులు,వారి కుటుంబ సభ్యులచే నిర్వహించ బడుతున్న ఈ మహా పడిపూజకు సాయంత్రం సమయంలో 108 కళాశాలతో అంగరంగ వైభవంగా నియమంతో పూజనిర్వహించడం జరుగుతున్నదని, కావున భక్తులందరూ సకాలమున కు విచ్చేసి స్వామివారి పడిపూజ కార్యక్రమానికి కనులారా తిలకించి, ప్రసన్నం చేసుకుని అనంతరం తీర్ధ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని గురు స్వామి గోవిందు యాదగిరి కోరారు.శీతల స్నానం తొలి నియమం - భూతల శయనం మలినియమం

**- సత్యనారాయణ అయ్యప్ప గురు స్వామి.**

ఈనెల 8వ తేదీన గోవిందు యాదగిరి అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ చేసి 18 వ పాదం సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాశీస్సులు తెలియజేశారు.అనంతరం సత్యనారాయణ గురుస్వామి మాట్లాడుతూ దేశమంతటా "స్వామియే శరణం అయ్యప్ప" అంటూ స్వామి వారి నామస్మరణ మారుమొగుతుందన్నారు.ఏటేటా అయ్యప్ప దీక్ష దారుల సంఖ్య పెరుగుతూ కార్తీక మాసారంభంలో జోరందుకున్నాయన్నారు "శీతల స్నానం తొలి నియమం-భూతలశయనం మలినయం" అంటూ భక్తులు అచంచల భక్తితో అత్యంత కఠినమైన నియమ నిష్టలతో దైవంపై సంపూర్ణ విశ్వాసంతో ఈ దీక్షను చేపడుతున్నారు. ఆ మణికంఠుడు భక్తుల పాలిట కల్పతరువుగా కోరిన కోరికలు తీరుస్తూనే ఉన్నాడని,దానికి ఏటేటా పెరుగుతున్న కన్నెస్వాములే ప్రత్యక్ష నిదర్శనమని తెలుస్తోందని, గురుస్వామి పేర్కొన్నారు.

**అయ్యప్ప దీక్ష మతసామరస్యానికి ప్రతీక**

**- చెనమోని రాములు అయ్యప్ప గురు స్వామి.**

కులం, మతం, చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పరమార్థం. దీని ద్వారా ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణ తో కూడిన జీవన విధానం అలవడుతుందని, కేరళ రాష్ట్రంలో ప్రారంభమైన అయ్యప్ప దీక్ష నేడు దక్షిణ భారతదేశమంతటా విస్తరించిందన్నారు. అన్ని ప్రాంతాల కంటే మన రాష్ట్రంలోనే అయ్యప్ప దీక్ష తీసుకున్న వారు కఠిన నియమాలు ఆచరిస్తూ దీక్ష కాలాన్ని సంపూర్ణంగావిస్తారనే మంచి పేరు ఉందని చెనమోని రాములు గురుస్వామి తెలిపారు.ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి అయ్యప్ప స్వామి, సాయి సన్నిధి ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనుంజయ, గురుస్వాములు చెనమోని రాములు, చిలువేరు చంద్రమౌళి, చెట్లపల్లి ప్రసాద్, మొగలి పుల్లయ్య, రావెళ్ల వెంకటరావు, ప్రభాకర్ రెడ్డి, ఈరటి యాదయ్య,వెన్నం శేఖర్, మేకల నరసింహ్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ లో పండ్ల మార్కెట్ ను అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేస్తాం

## - గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి.





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 4 :** ఇబ్రహీంపట్నం నియోజికవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం కోహెడ రెవెన్యూ పరిధిలో దాదాపు 250 ఎకరాలలో 2000 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ సమీకృత మార్కెట్ (పండ్లు..కూరగాయలు...డ్రై ఉత్పత్తులు) ఏర్పాటు చేస్తున్నట్లు మన గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, రైతులు, వర్తకులు పెద్ద ఎత్తున బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలబిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కోహెడ ప్రాంతంలో అంతర్జాతీయ సమీకృత మార్కెట్ ఏర్పాటు చేసినందుకు ఈ ప్రాంత ప్రజలు రైతులు వర్తకులు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని అన్నారు.గత ప్రభుత్వం మార్కెట్ ఏర్పాటు చేస్తామని కాలాయపన చేసి రైతులను వర్తకులను మోసం చేసిందని, కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదని అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో అధునాతన మార్కెట్ నిర్మిస్తామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మార్కెట్ ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.రైతులకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.రైతు రుణమాఫీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వం దే అన్నారు.బీఆర్ ఎస్ పార్టీని బొందపెట్టి ఒక సంవత్సరం అయ్యిందని, కెసిఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యాడని, కేటీఆర్,హరీష్ రావు డ్రామా కంపెనీ మొదలు పెట్టి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వీరికి ప్రజలు పార్లమెంట్ ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెట్టినా బుద్ధి రాలేదని అన్నారు.వీరి అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,మార్కెట్ డైరక్టర్లు బండి మధుసూదన్ రావు,జైపాల్ రెడ్డి, అంజయ్య,రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్,నరసింహ్మ,నవరాజ్,గోవర్ధన్ రెడ్డి,వెంకట్ గుప్తా,ఇబ్రహీంపట్నంతో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన -ఎమ్మెల్యే







**చండూర్ డిసెంబర్ 4 (శాసనసభ న్యూస్) :** బుధవారం రోజు మునుగోడు మండలం పరిధిలో కొంపల్లి గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన మునుగోడు శాసనస భ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సీసీఐ అధికారులు ఇబ్బం ది పెడుతున్నారంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన స్థానిక రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చిన పత్తిని నాలుగైదు రోజులు దిగుమతి చేసుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారంటూ రైతుల ఆవేదన, సీసీఐ అధికారుల పై మండిపడ్డ రాజ్ గోపాల్ రెడ్డి తేమశాతం విషయంలో సీసీఐ అధికారులు ఉపయోగించే మిషన్లపై అనుమానాలు వ్యక్తం చేసిన రైతులు వాతావరణ పరిస్థితులు మారిన నేపథ్యంలో ట్రాక్టర్లు వచ్చిన వెంటనే తేమ శాతాన్ని చెక్ చేయాలని సీసీఐ అధికారులకు సూచన వచ్చిన ట్రాక్టర్ ను వచ్చినట్టే దిగుమతి చేసుకుని రైతులను ఇబ్బంది పెట్టొద్దన్న ఎమ్మెల్యే.

**- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.**

వీరెల్లిగూడెం గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కొరటికల్ గ్రామంలో రూ. 2 కోట్ల 30 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ కు భూమి పూజ చేశారు.పులిపల్పుల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో విద్యార్థులకు డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిధ



పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తూలేకలాన్(పెత్తుల్లా) గ్రామంలో

## ముగిసిన కబడ్డీ పోటీలు



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 4 :** ఇబ్రహీంపట్నం మండలం లోని తుల్ కలాన్ (పెత్తుల్లా) ఎం ఆర్ ఆర్ అధ్వర్యంలో నిర్వయించిన కబడ్డీ పోటీలు బుధవారంతో ముగిసాయి. గెలిచిన టీమ్ లకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇబ్రాహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ బహుమతులు మొదట గెలిచిన టీమ్ బన్నీ టీంకు, సెకండ్ గెలిచిన టీమ్ దిలీప్ టీమ్ లకు బహుమతులు అందచేసి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని ఆటలతో క్రీడాకారులకు మానసికంగా దృఢంగా ఉంటారని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని యువతకు క్రీడలకు, చదువుకునే యువతకు ఎం ఆర్ ఆర్ యువసేన ఎప్పుడు అండగా ఉంటామని క్రీడల వల్ల చెడు అలవాట్లకు దూరంగా వుంటారని అన్నారు. యువత కు క్రీడల వాళ్ల గ్రామాలలో మండలాల్లో స్నేహ భావాలు పెరుగుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేషాంక్ రెడ్డి, గ్రామ అధ్యక్షలు కోడూరి పండు దాసు,శివ శంకర్,రమేష్,శివ సాయి,మహి,సిద్దు,వెంకటేష్,ప్రభు, శ్రీకాంత్,సందీప్,భీమా,శ్రీకాంత్,యాదయ్య, బుగ్గయ్య,గ్రామ పెద్దలు తదితరులు పొల్గొన్నారు.

శాసనసభ

గురువారం 05 డిసెంబర్ - 2024

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తా:

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దామెర దేవేందర్.





**నాంపల్లి,శాసన సభ :** నాంపల్లి మండలం కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షుడిగా స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన దామెర దేవేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు నల్గొండ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ ఆఫీసులో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడస్వామి చేతుల మీదుగా దేవేందర్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నిలబెట్టుకుంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన శాయాశక్తులా కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డికి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్నమునేని రవీందర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరికె ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు పెరిక హరిప్రసాద్,కురుపాటి గణేష్,జిల్లా నాయకులు కుడుతల నాగరాజు, మండల నాయకులు పెరమాండ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు

---

## 'తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమే అందుకే అక్కడ మొదట ఉద్యమం మొదలైంది'

**- ఉద్యోగాల కల్పనపై ప్రధాని మోదీ మాట్లాడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్**

**- ప్రజల ఆశీస్సులతోనే సామాన్యుడినైన తాను సీఎం అయ్యానని వ్యాఖ్య**

మంత్రి శ్రీధర్‌బాబు తమను బెదిరించి పనులు చేయించుకున్నారని సరదాగా వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు.'రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ పాల్గొనట్లేదు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు బీసీ వ్యతిరేకులా ? కేసీఆర్ శాసనసభకు రావాలి'- రేవంత్‌రెడ్డి, సీఎం పదేళ్లు పాలించారని, పది నెలలైనా ఆగలేరా : ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని సీఎం చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు.ప్రభుత్వం ఒక్కరోజులోనే అద్భుతాలు సృష్టిస్తుందా ? సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో ఏ పని చేయాలన్నా విధివిధానాలు ఉంటాయని పేర్కొన్నారు. పదేళ్లు పాలించారని, పది నెలలైనా ఆగలేరా? అన్నారు. కేసీఆర్ శాసనసభకు రావాలని, తన మేధావితనాన్ని ప్రజలకు పంచాలని ఉద్ఘాటించారు. ఎకరంలో కోటి రూపాయల పంట ఎలా పండించారో కేసీఆర్ రైతులకు చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. కులగణనలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు పాల్గొనట్లేదని, వారు బీసీ వ్యతిరేకులా? అని నిలదీశారు.

## అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చాం

ఓ వైపు ప్రభుత్వ రంగం.. మరోవైపు ప్రైవేట్ రంగంపై ఫోకస్ పెట్టామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 60 ఐటీఐ సెంటర్లను అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చామని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళా సంఘాలకు కూడా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో విస్మరించబడ్డ పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఇందులో భాగంగానే రామగుండంలో ఎయిర్ పోర్టు నిర్మాణానికి ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. రామగుండంలో ఖచ్చితంగా ఎయిర్ పోర్టు తీసుకొస్తామని హామీ ఇచ్చార మంత్రి ఉత్తమ్. ఈ ఏడాది కాళేశ్వరం ప్రాజెక్ట్ నీళ్లు లేకుండానే రికార్డు స్థాయిలో వరి పంట సాగు వచ్చిందని తెలిపారు.

## 'నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు'

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ దురుద్దేశంతో చేసిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు. సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ పంజాగుట్టలోని నాగార్జున సర్కిల్‌లో కార్యాలయం తీసుకొన్నారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 1వ తేదీన పోలీసులు 120(బి), 386, 409,506 సెక్షన్ల కింద, అలాగే రెడ్‌విత్ 34, ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.ఈ నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్‌రావు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా రాజకీయంగా కీలకంగా వ్యవహరించడంతోపాటు 2014 నుంచి 2023 వరకు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారని పిటిషనర్ తరఫు న్యాయవాది పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ కక్ష్యల కారణంగానే హరీశ్‌రావుపై ఫిర్యాదు చేశారని, పోలీసులు కూడా తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పోలీసులు తదుపరి చర్యలు తీసుకోకుండా, అరెస్ట్ చేయకుండా స్టే విధించాలని మధ్యంతర అప్లికేషన్‌లో కోరారు.వేధించి బెదిరించారని హరీశ్‌రావుపై ఫిర్యాదు : 2021 మార్చిలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్‌లో ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశానని హరీశ్‌రావుపై ఫిర్యాదు చేసిన గదగోని చక్రధర్‌గౌడ్ చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపునకు మళ్లించే దిశగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఏర్పాటు చేశానని తెలిపారు. గతేడాది కూడా రైతు కుటుంబాలకు చెందిన 150 మంది వితంతులకు రూ.లక్ష చొప్పున నగదును పంపిణీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో సహా ఏ ఇతర నేతలను ఆహ్వానించలేదని చెప్పారు.ఇలాంటి సేవా కార్యక్రమాలతో తనకు మంచి పేరు వస్తుందనే స్థానిక ఎమ్మెల్యే అప్పటి మంత్రి అయిన హరీశ్‌రావు తనపై కక్ష పెంచుకున్నారని గదగోని చక్రధర్‌గౌడ్ వెల్లడించారు. అప్పటి నుంచి హరీశ్‌రావు, అయన అనుచరుల నుంచి బెదిరింపులు ప్రారంభమయ్యాయని తెలిపారు.ఆపకపోతే చంపేస్తామని బెదిరించారని వివరించారు. ఎన్నికల సమయంలో తనతోపాటు తన కుటుంబసభ్యులు, మిత్రుల కదలికలపై కూడా నిఘా ఉంచారని, తమ ఫోన్లను సైతం ట్యాపింగ్ చేశారని ఫిర్యాదులో వివరించారు.

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లు..

అర్హత సాధించిన వారికి ప్రత్యేకంగా ట్రాఫిక్ నిబంధనల అమలుపై శిక్షణ ఇచ్చి విధుల్లోకి తీసుకోనున్నారు.రాష్ట్రంలో 3 వేల మందికి పైగా ట్రాన్స్ జెండర్లుంటే.. వారిలో నగరంలోనే వెయ్యి మంది ఉన్నట్టు అంచనా. ఆసక్తిగల వారిని గుర్తించి నియమించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను గతంలో సీఎం ఆదేశించారు. ప్రస్తుతం ట్రాఫిక్ విభాగంలో పోలీసులు, హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారు. హోంగార్డుల తరహాలో ట్రాన్స్ జెండర్లను కూడా వాలంటీర్లుగా నియమించనున్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి పది రోజులపాటు ట్రాఫిక్ విధులపై శిక్షణ అందిస్తారు. వీరికి ప్రత్యేక యూనిఫాంతోపాటు ప్రతి నెల నిర్దేశిత స్టైపెండ్ ఇవ్వనున్నారు.

## సంభాల్ పర్యటనను అడ్డుకోవడం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనే

సంభాల్ హింసాకాండ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న తన కాన్వాయ్‌ను ఘజియాపూర్ సరిహద్దుల్లోనే ఉత్తరప్రదేశ్ పోలీసులు అడ్డుకోవడాన్ని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిలదీశారు.బాధిత ప్రజలను కలుసుకోకుండా అడ్డుకోవడం రాజ్యాంగం తనకు కల్పించిన హక్కును తోసిపుచ్చడమేనని అన్నారు. తన కాన్వాయ్‌ను వదిలిపెట్టి ఒంటరిగా పోలీసులతో కలిసి వెళ్లేందుకు కూడా సిద్ధపడ్డానని, అయితే తన మాటను లెక్కచేయకుండా కొద్దిరోజుల తర్వాత రావాలని అధికారులు చెప్పినట్టు తెలిపారు."మేము సంభాల్ వెళ్లేందుకు ప్రయత్నించాం. పోలీసులు నిరాకరిస్తూ మమ్మల్ని ముందుకు వెళ్లనీయలేదు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా బాధితులను కలుసుకు నేందుకు వెళ్లే హక్కు నాకు ఉంది. కానీ వాళ్లు నన్ను ఆపేశారు. నేను ఒంటరిగా పోలీసులతో వెళ్లేందుకు సిద్ధపడ్డా. అందుకు కూడా అధికారులు ఒప్పుకోలేదు. కొద్ది రోజుల తర్వాత వస్తే అప్పుడు అనుమతిస్తామని చెప్పారు. ఇది ఎల్ఓపీ, రాజ్యాంగ హక్కులకు వ్యతిరేకం. మేము కేవలం సంభాల్ వెళ్లి అక్కడ ఏమి జరిగిందో చూడాలనుకుంటున్నాం. ప్రజలను కలుస్తాం. నాకున్న రాజ్యాంగ హక్కును కూడా తోసిపుచ్చుతున్నారు. ఇదీ మన నవీన భారతం, రాజ్యాంగానికి చరమగీతం పాడే ఇండియా, అబేంద్కర్ రాజ్యాంగానికి చెల్లుచీటీ చెప్పే ఇండియా. మా పోరాటం కొనసాగుతుంది" అని ఘజియాబాద్ సరిహద్దుల్లో రాహుల్ మాట్లాడుతూ అన్నారు.కాగా, హింసాకాండ బాధితులను పరామర్శించే హక్కు లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్‌కు ఉందని ఆయన సోదరి, వయనాడ్ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ అన్నారు. "సంభాల్‌లో రాహుల్‌ను అడ్డుకోవడం సరికాదు. బాధితులను కలుసుకునే రాజ్యాంగ హక్కు ఆయనకు ఉంది. యూపీ పోలీసులతో ఒంటరిగా వెళ్తానని కూడా ఆయన చెప్పారు. అందుకు కూడా వాళ్లు ఒప్పుకోలేదు. పోలీసుల దగ్గర సమాధానం లేదు. ఈమాత్రం విషయాన్ని కూడా చక్కదిద్దలేని పరిస్థితి ఉత్తరప్రదేశ్‌లో ఉండొచ్చు. శాంతి భద్రతల విషయంలో పట్టువిడువలు లేని ధోరణిలో వారెందుకు మాట్లాడుతున్నారు?" అని ప్రియాంక ప్రశ్నించారు.

## మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇవ్వాల్సిందే.. ఎమ్మెల్సీ కవిత డిమాండ్

బుధవారం నాడు తన నివాసంలో జరిగిన తెలంగాణ జాగృతి వరంగల్, నల్గొండ జిల్లాల నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ప్రసంగించారు.ముఖ్యమంత్రి తమకు ఏదో చేస్తారన్న విశ్వసం ప్రజల్లో లేదని స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా ఇవ్వడం లేదు. నెలకు రూ. 2500 చొప్పున రూ. 30 వేలు ఒక్కో మహిళకు సీఎం బాకీ ఉన్నారు. రూ. 2 వేలు పెన్షన్ పెంచామని చెప్పారు కానీ పెంచలేదు. ఆ మొత్తం కూడా ఒక్కొక్కరికి రూ. 24 వేలు సీఎం బాకీ పడ్డారు. వీటన్నింటిపై మనం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి అని కవిత చెప్పారు.మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించినవాళ్లవుతారని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్పు పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిమళ్లింపు రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. ప్రజల పట్ల ప్రేమపూర్వకంగా వ్యవహరించడం, ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే తెలంగాణ సంస్కృతి అని తెలిపారు.కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు తెలంగాణ చేతిలో ఉండేదని, ఇప్పుడు అక్కడ కేంద్ర బలగాలు మోహరించాయని తెలిపారు. "నరసింహావతారంలా పేగులు మెడల వేసుకుంటా అని సీఎం అంటున్నారు కాదా ? నిజంగా ధైర్యం ఉంటే నాగార్జున సాగర్ వద్ద నరసింహావతారం ఎత్తి కేంద్ర బలగాలను వెనక్కి పంపించి మన నీళ్లు మనకు తీసుకురావాలని సవాలు చేస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణ జలాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు.ఏ హాస్టల్ లో ఏ ఆడపిల్లకు అన్యాయం జరిగి చనిపోయినా అక్కడికి వెళ్లి ఆ అన్యాయాన్ని ప్రశ్నించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము. ఆ తర్వాత దేశ వ్యాప్తంగా వస్తున్న సామాజిక మార్పులను పరిగణలోకి తీసుకొని బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం అంశాన్ని తీసుకున్నాము అని వ్యాఖ్యానించారు. గతంలో ప్రారంభించిన కార్యచరణను ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు. అనేక వర్గాల నుంచి తమకు మద్దతు వస్తోందని చెప్పారు.కేసీఆర్ స్ఫూర్తితో, ప్రొఫెసర్ జయశంకర్ మార్గదర్శకత్వంలో తెలంగాణ జాగృతి సంస్థ ఏర్పడిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా అనేక సామాజిక ఉద్యమించిందని తెలిపారు. అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం పోరాడి సాధించామని గుర్తు చేశారు. 16 రాజకీయ పార్టీలను ఒప్పించి మహిళా రిజర్వేషన్ చట్టం సాకారం కావడానికి కృషి చేశామని స్పష్టం చేశారు.

( మొదటి పేజీ తరువాయి )

## డిప్యూటీకి 'ఓకే' చెప్పిన శిందే..!

మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా భాజపా సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతుండగా..డిప్యూటీ సీఎం పదవిని స్వీకరించేందుకు ఏక్‌నాథ్ శిందే సుముఖత చూపారు.ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.రెండున్నర ఏళ్ల పాటు సీఎం పదవిలో కొనసాగిన శిందే.. డిప్యూటీ సీఎం బాధ్యతలను సహకరించేందుకు నిరాకరించినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి.ప్రస్తుతం ఆయన తీసుకున్న ఈ నిర్ణయం ఊహాగానాలకు చెక్ పెట్టినట్లయింది. కాగా.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. సీఎం పదవిలో భాజపా సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్‌ను కూర్చోబెట్టేందుకు భాజపా అధిష్ఠానం నిర్ణయించింది.భాజపా కోర్ కమిటీ సమావేశంలో ఫడణవీస్ పేరును ప్రతిపాదించగా.. ఏకగ్రీవంగా ఆమోదించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. డిసెంబరు 5న ప్రమాణ స్వీకరణ కార్యక్రమం జరగనుండగా.. ఎవరెవరూ ఏ బాధ్యతలు తీసుకుంటారనే విషయంపై స్పష్టత లేకపోయింది.అజిత్ పవార్‌తో పాటు డిప్యూటీ సీఎంగా బాధ్యతలు తీసుకునేందుకు శిందే అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.

## రేవంత్ రెడ్డీ! నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి సరైన స్థానంలో ఉంటుంది: కేటీఆర్

రేవంత్ రెడ్డీ! నువ్వెన్ని కథలు పడ్డా నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి సరైన స్థానంలో ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఎక్కడైతే పెట్టారో... అక్కడ తెలంగాణ తల్లి కచ్చితంగా నిటారుగా నిలబడుతుందన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... మూర్తీభవించిన స్త్రీగా తెలంగాణ తల్లిని కేసీఆర్ రూపొందించారన్నారు.కానీ కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి రూపాన్ని మారిస్తే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు. నాడు ఇందిరాగాంధీ ప్రతిష్ఠించిన భారతమాత రూపాన్ని వాజ్ పేయి అధికారంలోకి వచ్చాక మార్చలేదన్నారు. దేశంలో ఎన్నోచోట్ల అధికార మార్పిడి జరిపినప్పటికీ ఆయా రాష్ట్రాల విగ్రహాల రూపును మార్చలేదన్నారు.తెలంగాణ తల్లి రూపును మాపే ప్రయత్నం ఇకనైనా మానుకోవాలన్నారు. అధికారం ఉందని పోలీసు బలగాల మధ్య మీ నాటకాలు కొంతకాలం మాత్రమే సాగుతాయని... కానీ ఎల్లకాలం ఇదే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. అంబేద్కర్ సచివాలయం గురించి, పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి మాత్రం మాట్లాడటం లేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని 2007 ఉద్యమ కాలంలో రూపొందించినట్లు చెప్పారు.

## భూకంపంతో కదిలిన సమ్మక్క గద్దెలు..

భూకంప కేంద్రాన్ని ములుగులో భూమికి 40 కిలోమీటర్ల లోతున గుర్తించారు. హైదరాబాద్‌తోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్టణం, జగ్గయ్యపేట, నందిగామ, ఏలూరు సహా పలు ప్రాంతాల్లోనూ భూమి కంపించింది. ములుగులో ఏర్పడిన భూకంప తీవ్రతకు మేడారంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెలు కంపించాయి.గద్దెల వద్ద ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల్లో భూకంపం నమోదైంది. భక్తులు పూజలు చేస్తుండగా ఒక్కసారిగా కంపించింది. అయితే, పూజల్లో నిమగ్నమైన భక్తులు అదేమీ పట్టించుకోలేదు. మరో గద్దె వద్ద ఏర్పాటు చేసి సీసీ కెమెరాలో అక్కడున్న పూజారి తీవ్రతను అనుభవించడం కనిపించింది.ఏం జరిగిందో తెలియక ఆయన అయోమయంగా దిక్కులు చూస్తుండిపోయాడు.

## సభా సమరం.. 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈనెల 9 నుంచి నిర్వహించనున్నట్టు గవర్నర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. పలు అంశాలు ఈ సమావేశాల్లో చర్చించనున్నట్టు తెలుస్తోంది.అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారనేది ఈనెల 9న జరిగే బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు.సంక్రాంతి తరువాత రైతు భరోసా వేస్తామని సీఎం ప్రకటించారు. అయితే, అందుకు సంబంధించిన విధివిధానాల రూపకల్పనపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటికే పలు అంశాలతో కూడిన నివేదికను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ఈ అంశాలను అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా.. అర్హులైన రైతులకే దక్కేవిధంగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోంది. కొత్తగా తీసుకురానున్న ఆర్వోఆర్ చట్టంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కులగణన సర్వే ద్వారా వచ్చే గణాంకాలను అసెంబ్లీలో పెట్టి చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ రావాలని సీఎం రేవంత్‌రెడ్డి వివిధ సందర్భాల్లో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సభకు కేసీఆర్ వస్తారా? లేదా? అనేదానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

## ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక ప్రకటన చేశారు.

ఇండ్ల పథకం అమలుకు ఉన్న అవరోధాలను అధిగమిస్తూ అమలుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేసిందని తెలిపారు."ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం, కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పేటెంట్. ఈ రోజు కూడా రాష్ట్రంలో ఏ గ్రామానికి పోయినా, ఏ తండాకు పోయినా, ఏమారుమూల ప్రాంతానికి పోయినా ఇందిరమ్మ ఇళ్ళే కనబడతాయి. ఈ ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలు ఒక వంతు అయితే, మేం కట్టించే ఇందిరమ్మ ఇళ్లు మరో వంతు. మేం గర్వంగా చెబుతున్నాం ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి ఇస్తామని చెబుతున్నాం' అని మంత్రి పొంగులేటి అన్నారు.లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేలా ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా రాజకీయ ప్రమేయానికి తావు లేకుండా అర్హులైన వారిని ఎంపిక చేయడానికి వీలుగా మొబైల్ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ యాప్‌ను సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఆవిష్కరించనున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఒక్కో ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా పేరు మీద ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ ఇండ్లకు నాలుగు దశల్లో లబ్ధిదారులకు చెల్లింపులు చేస్తామని భరోసా ఇచ్చారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని అన్నారు.ఈ పథకం కింద నిర్మించే ఇండ్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణం, వంటగది, టాయిలెట్ సౌకర్యాలను కలిగి ఉంటాయి. గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేది. ఇప్పుడు ఆవ్యవస్థను రద్దుచేసి లబ్దిదారులే ఇళ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పిస్తున్నాం. లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా నిర్మించుకోవచ్చు. రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాలను చేపడతామమని మంత్రి ప్రకటించారు.